క్లుప్తంగా

ఎస్పీని కలిసిన కౌటాల సీఐ సాదిక్ పాషా



ఎస్పీ సురేశ్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఐ

ఆసిఫాబాద్: కౌటాల సీఐగా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన సాదిక్ పాషా ఎస్పీ సురేశ్‌కుమార్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లా కేంద్రం నుంచి జగిత్యాలకు బదిలీపై వెళ్తున్న ఆర్ఐ నవీన్ ఎస్పీని కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఇద్దరు అధికారులకు ఎస్పీ సుభాకాంక్షలు తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న ఏవో మిలింద్ కుమార్

వాంకిడి: మండలంలోని కోమటిగూడ గ్రామంలో వ్యవసాయ అధికారులు ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో జాడె మిలింద్ కుమార్ మాట్లాడుతూ ఆయిల్‌పామ్ సాగుతో అధిక దిగుబడులు పొందవచ్చునని అన్నారు. ఈ సాగుకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తోందని, దీని సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ పంటసాగుకు ఆసక్తి కనబర్చిన పలువురి రైతులను ఎంపిక చేసుకుని వివరాలు నమోదు చేసుకున్నారు. ఉప సర్పంచ్ పురుషోత్తం, ఏఈవోలు అరవింద్, శంకర్, తాండవ కృష్ణ పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఎడ్ల పందేలు



పోటీలను ఆసక్తిగా తిలకిస్తున్న ప్రజలు

కౌటాల: మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామ శివారులో నిర్వహిస్తున్న ఎడ్ల పందేలు రెండో రోజు గురువారం ఉత్సాహంగా కొనసాగాయి. గ్రామాల నుంచి రైతులు తరలివచ్చి పోటీలను ఆసక్తిగా తిలకించారు. మరో మూడురోజుల పాటు పోటీలు కొనసాగుతాయని నిర్వాహకులు ఎల్ములే గోసాయి, నారులే ప్రదీప్ తెలిపారు.

బీఎస్పీ నాయకుల ముందస్తు అరెస్టు



కౌటాల పోలీస్‌స్టేషన్‌లో బీఎస్పీ నాయకులు

కౌటాల/బెజ్జూర్: ఇటీవల రాష్ట్ర అసెంబ్లీలో గిరిజనుల మనోభావాలు కించపరిచేలా మాట్లాడిన సీఎం కేసీఆర్ వ్యాఖ్యలకు నిరసనగా బెజ్జూర్ మండలంలో బీఎస్పీ ఆధ్వర్యంలో గురువారం ధర్నాకు పిలుపునిచ్చారు. దీంతో నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. కౌటాల పోలీస్‌స్టేషన్‌లో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మోర్లె గణపతి, నియోజకవర్గ ఇన్‌చార్జి హర్షద్‌హుస్సేన్, నాయకులు రాంటెంకి నవీన్, కొండ రాంప్రసాద్, కొండయ్య, మోతిరాం, దేవాజీ, భారత్‌ను ఉన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

ఆసిఫాబాద్‌రూరల్: భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లోకేశ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భగీరథ కార్మికులకు సమానపనికి సమాన వేతనం, పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సంఘం కార్మికుల జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, బాలేశ్, చందు, సంతోశ్ తదితరులు ఉన్నారు.

ఆలయంలో అభివృద్ధి పనులు ప్రారంభం

కౌటాల: మండలంలోని గుండాయిపేట గ్రామంలోని హనుమాన్ ఆలయంలో గురువారం ఆలయకమిటీ సభ్యులు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఉప సర్పంచ్ లహంచు పటేల్, కమిటీ అధ్యక్షులు భాస్కర్, తుకారం తదితరులు పాల్గొన్నారు.

‘పది’ ఉత్తీర్ణతకు ‘మిషన్ లక్ష్యం’

- విద్యార్థులకు ప్రత్యేక తరగతులు
- స్పెషల్ స్టడీ అవర్లు
- కృషి చేస్తున్న ఉపాధ్యాయులు
- ఆశ్రమాల్లో స్లిప్ టెస్టులు



మోడి ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు

కెరమెరి: పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలు కృషి చేస్తున్నాయి. ‘మిషన్ లక్ష్యం’తో వంద రోజుల కార్యక్రమాన్ని ఐటీడీఏ అధికారులు ప్రారంభించారు. గతంలో కంటే ఈసారి ఉత్తమ ఫలితాల సాధనకు కృతనిశ్చయంతో ముందుకు వెళ్తున్నారు. మండలంలోని మోడి, కేజీబీవీ, అనార్‌పల్లి, రాంజీగూడ, హట్టి ఆశ్రమ పాఠశాలల శత శాతం వైపు పరుగులు పెడుతున్నాయి.

మండలంలో..

మండలంలోని ఐదు ఆశ్రమ పాఠశాలల్లో 224 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పదో తరగతి పరీక్షల సమయం దగ్గరపడుతోంది. సరిగ్గా నెల రోజుల మాత్రమే ఉంది. విద్యార్థులను పరీక్షకు పూర్తిస్థాయిలో సంసిద్ధులను చేసేలా ఉపాధ్యాయులు దృష్టిసారించారు. ఇప్పటికే స్లిప్, గ్రాండ్ టెస్టులు, ప్రత్యేక తరగతులు, స్టడీ అవర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఉదయం 5 నుంచి 8:30 గంటల వరకు, సాయంత్రం 7 నుంచి రాత్రి 10:30 వరకు తరగతులు కొనసాగుతున్నాయి.



హట్టిలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

అనార్‌పల్లి ఆశ్రమ పాఠశాలలో 34 మంది విద్యార్థులు పరీక్షలు రాయనుండగా, హట్టిలో 38, రాంజీగూడలో 20, మోడిలో 98, కేజీబీవీలో 34 మంది విద్యార్థినులు పది పరీక్షలు రాయనున్నారు.

మిషన్ లక్ష్యం..

ఐటీడీఏ అధికారులు డిసెంబర్ 31 నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మిషన్ లక్ష్యం అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈనెల 31 వరకు కొనసాగనుంది. వంద రోజుల కార్యక్రమంలో భాగంగా 9 స్లిప్ టెస్టుల్లో ఇప్పటికే 5 పూర్తయ్యాయి. మిగిలిన 31 వరకు పూర్తి చేయనున్నారు. కాగా, గ్రాండ్ టెస్టు ఒకటి పూర్తయింది. టీచర్లు రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. సబ్జెక్టుల్లో సందేహాలను నివృత్తి చేస్తున్నారు. చదువుల్లో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నారు.

స్లిప్ టెస్టులు నిర్వహిస్తున్నాం



సబ్జెక్టుల వారీగా స్లిప్ టెస్టులు నిర్వహిస్తున్నాం. స్టడీ అవర్లలో విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసుకుంటున్నాం. చదువుల్లో వెనుకబడిన వారిపై ప్రత్యేక దృష్టిపెడుతున్నాం.
– ప్రేందాస్, హెచ్‌ఎం, హట్టి

ప్రత్యేక తరగతులతో ప్రయోజనం



ప్రత్యేక తరగతులతో విద్యార్థులకు ఎంతో దోహదపడుతున్నాయి. చదవడం, రాయడం రాని విద్యార్థులు ఈ స్టడీ అవర్లలో మెరుగవుతున్నారు. పరీక్షలకు సంసిద్ధులుగా చేస్తున్నాం.
– వసంత్‌రావు, హెచ్‌ఎం, అనార్‌పల్లి

మార్చి 31 వరకు తరగతులు



ఈనెల 31 వరకు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు కొనసాగిస్తాం. పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన టెస్టులతో వారిలో ఉన్న పరీక్షల భయం వీడింది.
– ప్రేంసింగ్, హెచ్‌ఎం, మోడి

అటెన్షన్ ప్లీజ్.. నిరుపయోగంగా ట్యాంకులు



కెరమెరి: మండలంలోని 26 ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. ఈ ట్యాంకులు నిర్మించి రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు నీటి సరఫరా చేయలేదు. ట్యాంకుల్లో భగీరథ నీరు నింపాల్సి ఉన్నా అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. ఇప్పటికైన పట్టించుకోవాలని విద్యార్థులు కోరుతున్నారు.

– సంబంధిత అధికారి: కె.సుధాకర్, ఎంఈవో, సెల్: 94929 70117

రసాభాసగా గ్రామసభ

బెజ్జూర్: మండలంలోని పెద్ద సిద్దాపూర్‌లో నూతన పంచాయతీ భవనం నిర్మించడానికి సర్పంచ్ పార్వెటి రవి అధ్యక్షతన గురువారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. పెద్ద సిద్దాపూర్ పంచాయతీలో రంగాపూర్, చిన్నసిద్దాపూర్‌లు ఉన్నాయి. గ్రామ పంచాయతీలో అత్యధిక జనాభా కలిగిన చిన్నసిద్దాపూర్‌లో భవనం నిర్మించాలని గ్రామస్తులు ఆందోళన చేశారు సమస్యను పరిష్కరించడానికి ఎంపీవో రమేశ్‌రెడ్డి రావాలని డిమాండ్ చేశారు. ఎంపీవో రాలేకపోవడంతో గ్రామసభ అర్ధాంతరంగా ముగిసింది. చిన్నసిద్దాపూర్‌లో భవన నిర్మాణానికి కొట్రంగి లింగయ్య, చౌదరి మల్లయ్యలు రెండు గుంటల భూమిని దానం చేసినా, నిర్మించడానికి అధికారులు చొరవ చూపకపోవడం విడ్డూరంగా ఉందని గ్రామస్తులు ఆరోపించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

పెంచికల్‌పేట్: మండలంలోని మురళీగూడలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులను సర్పంచ్ పార్వెటి ఈశ్వరిబాయి గురువారం ప్రారంభించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఉప సర్పంచ్ కామెర ప్రభాకర్, నాయకులు పూజరి వెంకటి, గురుదాస్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే సక్కు జన్మదిన వేడుకలు



అన్నదానం చేస్తున్న నాయకులు

కెరమెరి: ఆసిఫాబాద్ ఎమ్మెల్యే ఆత్రం సక్కు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఉచిత అన్నదానం చేశారు. వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు భారీగా తరలివచ్చి భోజనం చేశారు. అంతకుముందు కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెందోర్ మోతిరాం, జెడ్పీటీసీ సెడ్మకి దుర్పతబాయి, వైస్ ఎంపీపీ అబ్దుల్ కలాం, ఎంపీటీసీ సకారాం, సర్పంచులు న్యానేశ్వర్, జగన్నాథ్‌రావు, ఉపసర్పంచ్ నిసార్, ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ మండల అధ్యక్షుడు భీంరావు, నాయకులు రఘు, రాథోడ్ ఉత్తం నాయక్, భీంరావు, శివాజీ, ధర్మూ ఉన్నారు.

రెబ్బెన: స్థానిక గెస్ట్‌హౌస్ ఆవరణలో బీఆర్‌ఎస్ పార్టీ శ్రేణులు భారీ కేక్‌ను కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళా విభాగం ఆధ్వర్యంలో స్థానిక పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పుంజుమేరగూడ, గంగాపూర్ జెడ్పీహైస్కూల్, పులికుంట కాలనీ, సాంఘిక సంక్షేమ బాలికల రెసిడెన్సీ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ సంతోష్, ఎంపీపీ సౌందర్య, పీఏసీఎస్ చైర్మన్ సంజీవ్‌కుమార్, వైస్ చైర్మన్ మహేశ్‌గౌడ్, సర్పంచ్ సోమశేఖర్, ఎంపీటీసీ రాము, మధునయ్య పాల్గొన్నారు.

తిర్యాణి: గ్రామాల్లో ఎమ్మెల్యే ఆత్రం సక్కు జన్మదిన వేడుకలను బీఆర్‌ఎస్ నాయకులు, అభిమానులు ఆధ్వర్యంలో నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ ఆధ్వర్యంలో లింగిగూడ, కన్నెపెల్లి, రాంబాయిగూడ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్‌లు, పెన్నులు, పలకలను అందజేశారు. ఎంపీపీ శ్రీదేవి, ఆసిఫాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ హన్మండ్ల జగదీశ్, ఆత్రం సక్కు యూత్ ఫోర్స్ అధ్యక్షుడు వినోద్, మాజీ జెడ్పీటీసీ కమల తదితరులు ఉన్నారు.

ఆసిఫాబాద్‌రూరల్: ఎమ్మెల్యే ఆత్రం సక్కు జన్మదినం సందర్భంగా మండలంలోని యాపలపాటి స్కూల్‌లో ఎంపీపీ మల్లికార్జున్ విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సి స్కూల్‌లో విద్యార్థులకు నాయకులు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.

సర్కారు బడికి కొత్త హంగులు

- ‘మనఊరు మనబడి’తో మారిన రూపురేఖలు
- గంగాపూర్ ప్రాథమిక పాఠశాలకు రూ.32.63 లక్షలు



గంగాపూర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల



పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు

రెబ్బెన: సర్కారు బడుల అభివృద్ధి, బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మన ఊరు–మన బడి పథకాన్ని తీసుకొచ్చింది. దీన్ని అమలు ద్వారా బడుల రూపురేఖలు మారుతున్నాయి. విద్యార్థుల కోసం అన్ని వసతులు కల్పిస్తోంది. తాగునీరు, మూత్రశాలలు ఏర్పాటు, ఇంకా తదితర వాటికి మరమ్మతుకు నిధులు కేటాయిస్తోంది. మనఊరు–మనబడిలో తొలివిడుత కింద మండలంలో 20 పాఠశాలు ఎంపిక కాగా, గంగాపూర్ ప్రాథమిక పాఠశాలల్లో పనులు పూర్తయి ఇటీవల ప్రారంభమయ్యాయి. ఈ బడికి రూ.32.63 లక్షలు మంజూరయ్యాయి. మరమ్మతుకు రూ.6.82 లక్షలు, ఎలక్ట్రిసిటి పనుల కోసం రూ.2.24 లక్షలు, తాగునీటి కోసం రూ.76 వేలు కేటాయించారు. ఈజీఎస్ నిధులతో మరుగుదొడ్లు, వంటిగదిని నిర్మించారు. ప్రస్తుతం పాఠశాలలో బాలికలకు 24, బాలురలకు 24 మూత్రశాలలు ఉండగా ఇరువురికి 3 చొప్పున మరుగుదొడ్లు అందుబాటులో ఉన్నాయి. విద్యార్థుల కోసం హ్యాండ్‌వాష్, తాగునీటి కోసం నల్లాలు నిర్మించారు. 77 డ్యుయల్ డెస్క్ బెంచీలు, బ్యాక్‌బోర్డు స్థానంలో 5 గ్రీన్‌బోర్డులు ఏర్పాటు చేశారు. అన్ని గదుల్లో పూర్తిస్థాయిలో లైటింగ్, ఫ్యాన్లు అమర్చారు. త్వరలో టీచర్స్, హెడ్‌మాస్టర్ ఫర్నిచర్ సైతం రానుంది. తరగతి గదుల ముందు భాగంలో నూతనంగా టైల్స్ వేసి రేలింగ్ ఏర్పాటు చేశారు. భవనానికి మరమ్మతు చేపట్టి రంగులు వేయడంతో కొత్త రూపును సంతరించుకున్నాయి.

విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం

కార్పొరేట్ దీటుగా ప్రభుత్వ బడుల్లో మౌలిక వసతులు కల్పిస్తుండడంతో విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ఒకప్పుడు అత్యధిక డ్రాపౌట్స్ ఉన్న పాఠశాలల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండే గంగాపూర్ పాఠశాలను ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి తీర్చిదిద్దారు. 2011లో రాష్ట్రంలో మొదటిసారిగా ఈ పాఠశాలలో విద్యార్థులకు ఇంగ్లిష్ మీడియం బోధనను ప్రారంభించారు. దాంతో క్రమంగా విద్యార్థుల సంఖ్య పెరుగుతూ వస్తోంది. ఈ పాఠశాలలో 1 నుంచి 5వ తరగతి వరకు 152 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో 83 మంది బాలురు, 69 మంది బాలికలు ఉన్నారు.

డెస్క్ బెంచీలు బాగున్నాయి



పాఠశాలలో కొత్తగా ఏర్పాటు చేసిన డెస్క్‌బెంచీలు చాలా బాగున్నాయి. ఎంతో సౌకర్యవంతంగా కూర్చోగలుగుతున్నాం. పాఠశాలకు రంగులు వేసి అందంగా తయారు చేశారు. హ్యాండ్‌వాష్ ఇతర సౌకర్యాలు కల్పించారు.
– నగోష లలిత, 5వ తరగతి

అన్ని సౌకర్యాలు




మా పాఠశాలకు అన్ని సౌకర్యాలు వచ్చాయి. తరగతి గదుల్లో కొత్త ఫ్లోరింగ్, గదుల్లో ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్లు, నీటి కోసం నల్లాలు తదితర సౌకర్యాలు కల్పించారు. ప్రైవేటు బడుల్లో కూడా ఈ తరహాలో సౌకర్యాలు కనిపించవు. – క్రిష్ణ చైతన్య, 5వ తరగతి

కొత్త రూపు తీసుకువచ్చాం




మనఊరు మనబడి నిధులతో పాఠశాలకు కొత్త రూపును తీసుకువచ్చాం. ఇప్పుడు పాఠశాల కార్పొరేట్‌కు ఏమాత్రం తీసిపోని రీతిలో తయారైంది. పాఠశాల విద్యాకమిటీ చైర్మన్, విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో పాఠశాల రోజురోజుకు వృద్ధి చెందుతోంది.– చంద్రకాంత్,హెచ్‌ఎం

ఎంఐఎం ఆవిర్భావ వేడుకలు



కాగజ్‌నగర్‌టౌన్: వేడుకల్లో పాల్గొన్న నాయకులు



జిల్లాకేంద్రంలో జెండా ఎగురవేస్తున్న ఎంఐఎం నాయకులు

ఆసిఫాబాద్: జిల్లా కేంద్రంలో ఎంఐఎం ఆవిర్భావ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. నూర్‌నగర్‌లోని ఆజాద్ చౌక్ వద్ద పట్టణ అధ్యక్షుడు మహ్మద్ సల్మాన్ ఖాన్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిఠాయిలు పంచుకున్నారు. పార్టీ నాయకులు మీర్ కాశిఫ్ అలీ హస్మీ, ఫైసల్, మహ్మద్ పాషా, షేక్ చాంద్, షేక్ అలీ, కలాం అన్సారీ, అజిమొద్దీన్, మహ్మద్ అలీ, లాయక్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్: పట్టణంలో ఎన్టీఆర్‌చౌక్ సమీపంలో పార్టీ జెండాను పట్టణ అధ్యక్షుడు అబ్దుల్ ముబీన్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని ప్రోత్సహిస్తూ అభివృద్ధిని గాలికి వదిలేసిందని ఆరోపించారు. ఎంఐఎం పార్టీ ప్రజల పక్షాన ఉంటూ పోరాటాలు చేస్తోందని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అణగారిన వర్గాలకు అండగా నిలుస్తోందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ కార్యదర్శి జావిద్ మస్‌లస్, నాయకులు ఎంఏ ఆబీద్ ఖాద్రి, సయ్యద్ సాదిక్, ఎండీ నియాజుద్దీన్, ఎండీ అఫ్జల్, షేక్ అజీగర్, అహ్మద్ పాషా, అమర్ బిన్ సయిద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉత్తమ పౌరులుగా ఎదగాలి



మాట్లాడుతున్న డీఐఈవో శ్రీధర్ సుమన్

ఆసిఫాబాద్‌రూరల్: క్రమశిక్షణ, పట్టుదలతో విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలని డీఐఈవో శ్రీధర్ సుమన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన వార్షిక క్రీడాదినోత్సవం, ఫేర్‌వెల్ డే కార్యకమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులు మధ్యలో ఆపకుండా ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. నైతిక విలువలు కలిగి ఉండాలన్నారు. లక్ష్యంతో చదివితే జీవితో విజయం సాధిస్తారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ సంతోష్, పరుశురాం, శంకర్, రాందాస్,అధ్యాపకులు శ్రీనివాస్,తిరుపతి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల నిరసన

కాగజ్‌నగర్‌టౌన్: మూడు రోజుల రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా గురువారం తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో కాగజ్‌నగర్ పట్టణంలో అంగన్‌వాడీ ఉద్యోగులు నిరసన తెలిపారు. మున్సిపల్ కార్యాలయం నుంచి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయం వరకు ప్రదర్శన వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ టీచర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి రూ.26వేల వేతనం చెల్లించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

నిమిషం ఆలస్యమైనా అనుమతి లేదు

- సీఓఈ ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి
- గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి



వివరాలు వెల్లడిస్తున్న ప్రిన్సిపాల్ జ్యోతి

రెబ్బెన(ఆసిఫాబాద్): సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ) గురుకులాల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశం కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షకు ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రంలోకి అనుమతి లేదని రెబ్బెన సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమవేశంలో ఆమె వివరాలు వెల్లడించారు. ఈ నెల 5న సీఓఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంఈసీలో 19 మంది, సీఈసీలో 140 మంది విద్యార్థుల కోసం రెబ్బెన గురుకుల కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థులు తప్పనిసరిగా హాల్‌టికెట్, బాల్ పెన్, ఏదైనా గుర్తింపు కార్డు వెంట తెచ్చుకోవాలని సూచించారు.

చదవడం, రాయడం నేర్పించాలి



విద్యార్థితో చదివిస్తున్న భరత్‌రావు

కెరమెరి: విద్యార్థులందరికీ చదవడం, రాయడం నేర్పించాలని కెరమెరి కాంప్లెక్స్ క్లస్టర్ నోడల్ అధికారి భరత్‌రావు అన్నారు. మండలంలోని చింతకర్ర పాఠశాలను గురువారం ఆయన సందర్శించారు. తొలిమెట్టులో భాగంగా తరగతి పరిశీలన చేశారు. విద్యార్థులతో చదివించారు. టీఎల్‌ఎంను బాగా వినియోగించాలన్నారు. టీఎల్‌ఎం ద్వారా బోధన చేస్తే విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే అవకాశం ఉందన్నారు. రికార్డులు విధిగా నమోదు చేయాలన్నారు.